ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 22 జూన్ , 2025 | పేజీలు : 06

## ఇన్‌చార్జి మంత్రిని మర్యాద పూర్వకంగా కలసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : నూతనంగా ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, డిసబుల్ సంక్షేమ శాఖ మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ని మర్యాదపూర్వ కంగా వారి అధికారిక చాంబర్లో కలిసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామే లు శుభాకాంక్షలు, అభినందనలు తెలియ జేశారు.

# అందర్నీ ఆకట్టుకునేలా భవిత కేంద్రం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా కేంద్రంలో చేపట్టిన భవిత కేంద్రం అందర్నీ ఆకట్టుకునేలా ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భవిత కేంద్రం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. కాగా నల్గొండ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చేపట్టిన భవిత కేంద్రం ఆధునికీకరణ పనులు దాదాపు 90 శాతం పూర్తి కాగా, తక్కిన 10 శాతం పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాల్సిందిగా కలెక్టర్ చెప్పారు. శనివారం ఆమె ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉన్న భవిత కేంద్రం ఆధునికీకరణ పనులను పరిశీలించారు. భవిత కేంద్రం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ఆకట్టుకునే విధంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న విద్యార్థుల వివరాలను ఎంఈఓ అరుంధతి ద్వారా అడిగి తెలుసుకోగా, ప్రస్తుతం 16 మంది ఉన్నారని, ఉపనియామకంపై నియమించబడిన ఉపాధ్యాయులు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల సర్వే నిర్వహిస్తున్నారని, కేంద్రం ప్రారంభం నాటికి విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఎంఈఓ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్త్రీశక్తి భవన్ ను, ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు.జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి ,అసిస్టెంట్ ఇంజనీర్ రోహిత్, ఏపీఎం వినోద తదితరులు ఉన్నారు. రైతు భరోసా పథకం కింద 592.55 కోట జమ :రైతు భరోసా పథకం కింద జిల్లాలో శనివారం వరకు 4 లక్షల 97 వేల 280 మంది రైతులకు 592.55 కోట్ల 82 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద రైతులు వ్యవసాయ సాగుకు పెట్టుబడికి వినియోగించుకునేందుకు గాను ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే విడతల వారిగా ప్రతి రోజు కొంతమంది రైతుల బ్యాంక్ ఖాతాలలో నిధులను జమ చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద ఇస్తున్న మొత్తాన్ని రైతులు వ్యవసాయ పెట్టుబడికి వినియోగించాలని,ముఖ్యంగా విత్తనాలు,ఎరువులు,వ్యవసాయ పనిముట్లు,తదితర వాటికి వినియోగించాలని చెప్పారు.




## డిఏవి పాఠశాలలో అక్రమాలు..

### విద్యార్థుల తల్లిదండ్రులను బెదిరిస్తున్న యాజమాన్యం

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని డిఏవి హైస్కూల్లో అక్రమాలు కొనసాగుతున్నాయి. బ్లాక్‌మెయిల్‌తో విద్యార్థుల తల్లి దండ్రులను బెదిరిస్తూ ఇబ్బంది పెడుతున్నారు. డబ్బులు రాబట్టడం కోసం అడ్డదారులు తొక్కుతూ జాతీయ విద్యా పరిశోధ నశిక్షణ మండలి నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా విద్యా ప్రమాణాలను పాటించకుండా నిరంకుశ ధోరణితో పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తోంది. పాఠశాలలో విద్యాబోధన నచ్చక తమ పిల్లలను వేరే పాఠశాలలో చేర్పించేందుకు సిద్ధమై టిసి కోసం డి ఏ వి పాఠశాలకు వెళితే జూన్ 5 తేదీ లోపే తీసుకోవాలని మీకు సమాచారం ఇవ్వటం జరిగిందని.జూన్ ఐదవ తేదీ దాటిన తర్వాత టి సి తీసుకుంటే ఆ విద్యా సంవత్సరానికి సంబంధించిమొత్తం ఫీజు కడితేనే తీసి ఇవ్వటం జరుగుతుందని బెదిరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆవేదనలు తెలియజేస్తున్నారు.జూన్ 5వ తేదీ లోపే టి సి తీసుకోవాలని ఏ విద్యా ప్రమాణాలు చట్టం తెలపడంలేదు.జూన్ ఐదవ తేదీనే టీ సి తీసుకోవాలనే నిబంధన లేదు. పరిస్థితిని బట్టి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పుడైనా ఎక్కడైనా ఏ పాఠశాలలోనైనా చేర్పించవచ్చు. అందుకు పాఠశాల యాజమాన్యంఎటువంటి ఆక్షేపణ కానీ ఆంక్షలు కాని విధించకూడదు. టీసీ తీసుకునే విషయంలో డీఏవి పాఠశాల యాజమాన్యం తమను ఇబ్బందులకు గురి చేయడంపై జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# యోగా ఒత్తిడిని తగ్గిస్తుంది



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** యోగ ,ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత శారీరక ఆరోగ్యం కలుగుతుందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కారించుకొని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో మిషన్ పరివర్తన్ యాంటీ డ్రగ్ వారోత్సవాలలో భాగంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హాజరై మాట్లాడుతూ యోగా అనేది పురాతన ఆధ్యాత్మిక అభ్యాసం మని యోగా చేయడం ద్వారా మనసు,శరీరాన్ని ఏకదాటిపై తీసుకొని రావచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి,ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్,సిఐలు,ఆర్ఐలు,ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట:** యోగాతో మానసిక దృఢత్వం, మంచి ఆరోగ్యం కలుగుతుందని, యువత మేలుకోని డ్రగ్స్‌కు దూరంగా ఉండి ప్రతి రోజు యోగా చేయాలని జిల్లా ఎస్పి కె.నర్సింహా అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందితో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అదేశాల ప్రకారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్‌రెడ్డి, ఎఆర్ అదనపు ఎస్పి జనార్ధన్‌రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, ఎఆర్ డిఎస్పి నర్సింహచారి, సిఐలు రాజశేఖర్, శివకుమార్, నర్సింహా, ఆర్ఎస్ఐ సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, మహేష్, ఎస్ఐలు సాయిరాం ఉన్నారు.

**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా న్యాయ శాఖ, భువనగిరి న్యాయవాదుల సంఘం, ఆర్ట్ అఫ్ లివింగ్ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో



భువనగిరిలో జిల్లా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగ దినోత్సవం మరియు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు, మొదటి అదన పు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి.వి.గౌడ్, ఉపాధ్యక్షులు రేణుక, ముఖ్య కార్యదర్శి బోల్లేపల్లి కుమార్, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగస్తులు పాల్గొన్నారు. ఈ యోగ కార్యక్రమ గురూజీలుగా గడ్డం శ్రీనివాస్, పబ్బతి సురేందర్, ఆముద బాలరాజులు కార్యక్రమంలో పాల్గొన్న అందరితో యోగాసనాలు వేయించారు.

**ప్రజాపక్షం/యాదాద్రి** : ఆరోగ్యకరమైన జీవితం జీవించాలంటే ప్రధాన సూత్రం యోగ అని, శరీరానికి, మనస్సుకి శక్తినిచ్చేదే యోగా అని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జిల్లా ఆరోగ్యం శాఖ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన కార్యక్రమం అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా వైద్య అధికారి మనోహర్, యువజన యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజనేయులు పాల్గొన్నారు.





## 23, 24న సిపిఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈ నెల 23, 24 తేదీల్లో మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహించే సీపీఎం నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. శనివారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ రాజకీయ శిక్షణ తరగతులకు నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, గౌతంరెడ్డి, బావండ్ల పాండు, పాపిరెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల సమాఖ్య అధ్యక్షురాలికి సన్మానం



**ప్రజాపక్షం/చివ్వెంల:** నూతన మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నికైన ధారావత్ పార్వతి సోమాని శనివారం పాండ్యనాయక్ తండాలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధారావత్ వీరన్న నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మహిళకు ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు అందే విధంగా సమన్వయంతో ముందుకు నడిపించాలని, పొదుపు సంఘాల ద్వారా మహిళల అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధారావత్ బిక్షం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు శత్రునాయక్, సైదా, మోహన్, హనుమా, శంకర్ పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/డిండి;** డిండి కేజీబీవి పాఠశాలలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. బాలికల అవగాహన సదస్సులో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కే. రమణ మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్, మిషన్ వాత్సల్య, వ్యక్తిగత పరిశుభ్రత, బ్యాడ్ టచ్, గుడ్ టచ్ వివరించారు. సెల్ఫోన్ వాడడం వలన పిల్లలు ఇబ్బందులు, న్యూట్రిషన్ ఫుడ్‌పై అవగాహన కల్పించారు. పిల్లల పైన లైంగిక నేరాల గురించి రక్షణ ఫోక్సో చట్టం, ఇతర చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయురాలు పావని, కేజీబీవి ఎస్‌వో లక్ష్మీ, ఏఎన్ఎం రుక్సానా, అంగన్‌వాడీ టీచర్స్ చంద్రకళ, సత్యవాణి, సరస్వతి, పద్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# యువతకు రాజకీయ పునాది ఎన్ఎస్‌యుఐ

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :**యువతకు ఎన్ఎస్‌యుఐ రాజకీయ పునాది లాంటిదని రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకట స్వామి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎన్ఎస్‌యుఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐని పటిష్టం చేయాలనే దృఢ సంకల్పంతో కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. గతంలో ఉన్న పాత కమిటీలన్నీ రద్దుచేసి త్వరలో కొత్త కమిటీలను వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్ ఎస్ యు ఐ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చురుకుగా పనిచేసే వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజకీయాలలోకి రావాలనుకునే వారికి ఎన్ ఎస్ యు ఐ మంచి మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఇన్చార్జీలు ప్రతీక్ సింగ్, పహాద్, నేషనల్ లీగల్ సెల్ కన్వీనర్ అక్బర్ తో పాటు స్థానిక నాయకులు అల్లి అంజన్ కుమార్ యాదవ్, బైరు ప్రసాద్, తన్నీరు శ్రవణ్, వెంకటస్వామి, సర్దార్ నాయక్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచితంగా కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు పంపిణీ




**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండలో సర్వీస్ నౌ కంపెనీ సహకారంతో యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో కుట్టు మిషన్ కేంద్రం స్థాపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా నల్లగొండలో చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామాల నుంచి బస్తీల నుండి మహిళలకు అవకాశం కల్పించి 30 మందికి మూడు నెలలు శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న టువంటి 30మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇస్త్రీ పెట్టెలు పంపిణీ చేయడం జరిగిందని యూత్ ఫర్ సేవా సెట్విన్ కోఆర్డినేటర్ ఎం సరిత ఏపీ తెలంగాణ కుట్టు మిషన్ ఇంచార్జ్ సాయికుమార్ తెలిపారు.యూత్ ఫర్ సేవా 2007 సంవత్సరంలో ప్రారంభమైంది ముఖ్యంగా యూత్ ఫర్ సేవా నాలుగు సెక్టర్ లో వర్క్ చేస్తుంది ఎడ్యుకేషన్ హెల్త్ ఎన్విరానెమెంట్ లైవ్లీహుడ్ వీటికి సంబంధించి భారత దేశ వ్యాప్తంగా 17 రాష్ట్రాల్లో పనిచేస్తుంది ముఖ్యంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంటు పోలీస్ డిపార్ట్మెంట్ వివిధ క్షేత్రాల వారితో కలిసి పనిచేస్తున్నాం దీని ద్వారా లైవ్లీహుడ్ అనే ప్రాజెక్టు ద్వారా ఈ తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాలలో కుట్టు మిషన్ కేంద్రాలు నెలకొల్పడం జరిగింది దీనిలో భాగంగా. మిగిలిన తదుపరి బ్యాచ్ వాళ్లకు మరో మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం వారికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ట్రైనర్ నాగమణి,సభ్యులు సాయి, స్వామి, భువనగిరి మహేందర్ పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా ఎప్పుడు ?

**ప్రజాపక్షం/సూర్యాపేట (పెన్‌పహాడ్):**రైతాంగానికి ఎకరానికి 12వేల రూపాయలు ఇచ్చారని, మరి భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశించారు. శనివారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని మాసారం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12వేలు ఆర్థికసాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి17 నెలలవుతున్న నేటికి ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. భూభారతిలో అసైన్‌మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న ప్రభుత్వ భూములన్నింటిని పేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పంచి ఇవ్వాలని, అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, గుంజ వెంకటేశ్వర్లు, కొండమీది రాములు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలతో జీవితం అంధకారం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** బాల్య వివాహాలతో జీవితం అంధకారంగా మారుతుందని ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సూపర్‌వైజర్ వరలక్ష్మీ అన్నారు. శనివారం మండల పరిధిలోని దేవత్‌పల్లి గేటువద్ద ఉన్నటువంటి ఎస్టి గురుకుల బాలికల పాఠశాలలోని 9, 10వ తరగతి విద్యార్థినిలకు బాలిక సాధికారత అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈసమావేశంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ బాలికలు సాధికారతను సాధించాలంటే విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్వాలంబన అవసరమని అన్నారు. బాలికలు బాలురతో పాటు అన్ని రంగాలలో పోటీ పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శారద, ఉపాధ్యాయులు కవిత, అనిత, పద్మప్రియ, అనురాధ, హెల్త్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలో సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థినీ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరు తూ శనివారం జిల్లా ధర్మ స్టూడెంట్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కొత్తగా నియమితులైన డి డి శశికళ ను మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు.జిల్లా కన్వీనర్ పెరిక సురేష్ మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థినీ , విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యల గురించి చర్చించి, విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. భారత రాజ్యాంగం మీద విద్యార్థిని , విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచ న చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌పి మీడియా రాష్ట్ర నాయకులు సాయి మహారాజ్, కో కన్వీనర్ మహేష్ కమిటీ నాయకులు చిన్ని , కిరణ్ , యశ్వంత్ , సమీర్ , రాకేష్ , తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల పరీక్షలో ఎవరికి ఎన్ని మార్కులో బహిర్గతం చేయాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గత నెల 18న నిర్వహించిన చౌకధర దుకాణాల డీలర్ల పరీక్షలో ఎవరికి ఎన్ని మార్కులు వచ్చాయో బహిర్గతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. శనివారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద మే 18న 30 గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ చౌకధరల దుకాణాల డీలర్ల ఖాళీలకు పరీక్షలు రాశారని అందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ లిస్ట్ ఆధారంగా ఐదుగురిని ఇంటర్వ్యూకు సెలక్ట్ చేశారని, కాని మార్కుల లిస్టును బహిర్గతపరచకపోవడంతో మిగతా అభ్యర్థులు అపోహ పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారుల పరీక్ష రాసిన అభ్యర్థులందరి మార్కులను బహిరంగ పరచాలని కోరారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, సింగం నరేష్, ధోనేటి శేఖర్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ గెలుపుకు కృషి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బిఆర్ఎస్ కి ఎంతో ముఖ్యమైనవని ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని కెటీఆర్ క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన నల్లగొండ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి భూపాల్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బిఆర్ఎస్‌కి ఎంతో ముఖ్యమైని అ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి కనగల్ నల్లొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,ఐయితగోని యాదయ్య,దేప వెంకటరెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు పాల్గొన్నారు.



# తెలంగాణ స్ఫూర్తి ప్రధాత జయశంకర్ సార్





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌సార్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో...** ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు జయశంకర్ సార్ దిక్సూచిలా మారారన్నారు. కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, ఎండి.ఇలియాస్‌ఖాన్, ఎండి. మాజీద్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఐల వెంకన్న, సాధినేని శ్రీనివాస్‌రావు, గుడిసె దుర్గాప్రసాద్, నల్లగంతుల నాగభూషణం, ఎండి.షోయబ్‌ఖాన్, జక్క నాగేశ్వర్‌రావు, గంటా శ్రవణ్‌రెడ్డి, పందిరి వేణు, భిక్షం పాల్గొన్నారు.

**బిసి ముఖ్యమంత్రి అయినప్పుడే జయశంకర్ సార్‌కు అసలైన నివాళి**



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 11వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన విగ్రహానికి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే జయశంకర్ సార్‌కు అసలైన నివాళులు అర్పించినవారమవుతామని అన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, యర్రబెల్లి దుర్గయ్య, దొనేటి శేఖర్, జానపాటి రవి, బంటు సైదులు, సింగం నరేష్, నక్క శేఖర్, కోల ఎల్లయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్‌సార్ అని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. శనివారం ఆచార్య జయశంకర్ వర్ధంతిని నేరేడుచర్లలో బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకారపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సుందరయ్య, కొమ్రాజు వెంకట్, బత్తిని శ్రీనివాసగౌడ్, చందమళ్ల నవీన్, మచ్చ సందీప్, నల్లగొండ లింగయ్య, చింతలచెర్వు లక్ష్మయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తెలంగాణ సిద్ధాంత కర్త అమర జీవి ఆచార్య జయశంకర్ సార్ 14వ వర్ధంతిని తుంగతుర్తి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గుండాగాని రాములుగౌడ్, మట్టపల్లి వెంకట్‌గౌడ్, గోపగాని రమేష్, తడకమళ్ల రవికుమార్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, పోడేటి లతీఫ్, బొజ్జసాయికుమార్, మధు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ ఉద్యమానికి చుక్కాని, తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోజ్ఞాని ఆచార్య జయశంకర్‌సార్ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకు సాగాలని తెలంగాణ జన సమితి లిగల్ సెల్ జిల్లా అధ్యక్షులు కుంచం చంద్రకాంత్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ సిద్దాంతకర్తా ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ జన సమితి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి, ఎస్‌సిఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి గోపి, విద్యార్ధి జన సమితి జిల్లా అధ్యక్షులు వినయ్‌గౌడ్, వీరేష్‌నాయక్, దివాన్ సతీష్, వేణురాజు, లోకేష్, చంద్రం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ప్రొఫెసర్ తెలంగాణ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపా ధ్యాయురాలు మీనాక్షి మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం, రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సిద్దాంత కర్తగా, స్ఫూర్తి ప్రధాతగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు తెలియపరుస్తూ తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా తిరిగిన వ్యక్తి ప్రొఫసర్ జయశంకర్ సార్ అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ వారి సేవలను కొనియాడారు.తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫసర్ జయశంకర్ సార్14వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కోర్టు ఎదురుగా ఉ న్న ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,ప్రతినిధి పుట్ట ఎంకన్న గౌడ్,గద్దె నాగరాజు,మల్లెబోయిన సతీష్ ,అంబటి శివ హరి ,వల్లకీర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అనంతరం శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ పాఠశాలలో , నాగారం గ్రామం లో గల జయశంకర్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, బత్తిని సహదేవ్ గౌడ్, బత్తిని రవీందర్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి, మల్లం వెంకటేశం, కదిరేని స్వామి, సీలోజు శ్రీరాములు, బంధారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, ఎక్కలదేవి శ్రీనివాస్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ హిల్ కాలనీ గ్రంథాలయంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫసర్ జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మాజీ కౌన్సిలర్ రమేష్ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హిరేకర్ రమేష్ జి, భూష రాజుల కృష్ణ, చంద్రమౌళి నాయక్, వీరయ్య, లక్ష్మణ్ నాయక్, ఎస్సీ నాయకులు ఆదాసు విక్రం, పి సత్యనారాయణ, గాజుల రాము, గోవింద్, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు




## నిషికా రెడ్డికి ఆశీర్వాదం

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాజీ జడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి మనమరాలు వాకిటి నిషికారెడ్డి మొదటి జన్మదిన వేడుకలు నారపల్లి సిబిఎస్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మాజీ వైసిపి కుంభం వెంకట్ పాపి రెడ్డి, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య తుమ్మల యుగంధర్ రెడ్డి, మాజీ మత్స్య గిరి గుట్ట చైర్మన్ కేసిరెడ్డి దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కందాల రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ వేదిక ధ్వంసం చేసిన వారిపై చర్యలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని గోవిందాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం చుట్టు సుందరికరణ వేదికను ద్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ దళితులు కోరుతూ శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన తర్వాత నిర్వాహకులు వేదిక ఏర్పాటు చేయాలని కట్టుబడి చేస్తున్న తరుణంలో పక్క చెల్క వారు అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా ఇరువర్గాలు పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసుకున్నట్లు సమాచారం. అంబేద్కర్ విగ్రహానికి వేదిక చెల్క పొడుగ్గా పెద్దగా వేదిక నిర్మాణం చేస్తున్నందుకు ద్వంసం చేసినట్లు తెలుస్తోంది. అనుమతులు లేకుండా చేస్తున్నట్లు సమాచారం. ఇట్టి విషయంలో యాదాద్రి కలెక్టర్ కార్యాలయంలో దళితులు పిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇరువర్గాల సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నీట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థినికి అభినందన

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో నల్లగొండ ఎస్ ఆర్ కాలేజ్ కి చెందిన విద్యార్థిని బచ్చు ప్రియాంక ఆలిండియా స్థాయిలో 100వ ర్యాంకు సాధించిన సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తన క్యాంప్ కార్యాలయంలో బచ్చు ప్రియాంక నీట్ 100 ర్యాంక్ విద్యార్థి ని తొపాటు లచ్చుమల్ల మాన్ రాజ్ లను శాలువలు తొ సన్మానించారు. అదేవిధంగా విద్యార్థుల తల్లితండ్రులాను ,ఎస్ ఆర్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ రమేష్, డిఎస్పి కెశివరాం రెడ్డి,ఎస్ఆర్ కళాశా జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాసరెడ్డి ,అసిస్టెంట్ జోనల్ సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఏకాగ్రతను సాధించే ఏకైక సాధనం యోగా

**ప్రజాపక్షం/చిట్యాల:** ఏకాగ్రతను సాధించే ఏకైక సాధనం యోగా అని, ఉరుకుల పరుగుల జీవితంలో నిత్య యోగా ఎంతో అవసరమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

**చిట్యాలలో...** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘణంగా జరుపుకున్నారు. యోగాసనాల ప్రాముఖ్యతను విద్యార్థులుకు ఉపాధ్యాయులు వివరించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు యోగసనాలను ప్రదర్శించారు. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ పెద్ది నరేందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జి మాధవి, కె రేవతి, సుధాకర్‌రెడ్డి, గూడ అరుణ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బకల్‌వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయడం వల్ల చదువులో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, దయాకర్‌రెడ్డి, అజ్మత్‌ఖాన్, నల్ల మేకల వెంకయ్య, సైదులు, నెహ్రూ, శ్రీనివాస్, శ్రీదేవి, గిరిజ, పద్మావతి, సునీత, మక్ల, శ్రీనివాస్‌రెడ్డి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోగల లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో శనివారం ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగాసనాలు వేశారు. పాఠశాల డైరెక్టర్ జెన్సీ జయరాజన్, యోగా శిక్షకుడు, హెచ్‌ఎం సుజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** ప్రతి ఒక్కరు యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని యోగా గురువు వేనేపల్లి ప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు రావెళ్ల సీతరామయ్య, బొల్లు రాంబాబు, కంపాటి నర్సయ్య, పందిరి రఘువరప్రసాద్, భ్రమరాంబ, మంగతాయారు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** నిత్యజీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని పట్టణ ప్రముఖ వైద్యులు, సన్‌రైజ్ వెస్ట్‌జోన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎ టుకూరి రామారావు తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా బైపాస్‌గ్రౌండ్‌లో వైద్యులతో కలిసి యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇఎన్‌టి ప్రసాద్, కొత్తమాసు జానార్ధన్, అంకతి మధుసూదన్, షాకిర్‌పాషా, రిటైర్డ్ టీచర్ సట్టు నాగేశ్వరరావు, వీరయ్య, గద్దె రఘు, జనపనేని కృష్ణ, వేమూరి సురేష్, గద్దె వెంకటేశ్వరరావు, అనురాధ, లాణన్య, మీనాక్షి, మేకల రాజారావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల:** ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలంటే తప్పని సరిగా యోగా చేయాలని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురష్కరించుకుని మునగాల, నడిగూడెం, మోతె మండలాల పోలీసులు పాఠశాల విద్యార్థులతో కలిసి యోగా చేశారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం ఎస్ఐ అజయ్‌కుమార్, మోతె ఎఎస్ఐ సత్యనారాయణ, మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిండి ఎస్ఐ బోదాసు రాజు హాజరై యోగా విశిష్టతను, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. ఈకార్యక్రమంలో యోగా గురువు భయ్యా మల్లయ్య, సాయిబాబా దేవాలయ చైర్మన్ పానుగంటి లక్ష్మీ నర్సింహా, ఖాయితీ పర్వతరెడ్డి, లాలునాయక్, శ్రీనివాస్‌గౌడ్, ఏటి కృష్ణ, సుజాత, మల్లేష్, వెంకటేష్, దామోదర్‌రెడ్డి, ఏటి రాధిక, సైదా, సురేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ అనే నినాదంతో వాసవి గార్డెన్‌లో యోగా డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ధర్మ జాగరణ కర్యవాహ శ్రీ వల్లాల సత్తయ్య హాజరై మాట్లాడుతూ యోగా మానవునికి ఎంతో అవసరం అని యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. మండల బిజెపి ప్రెసిడెంట్ పింగళి విజయ్‌భాస్కర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేష్, దయాకర్‌రెడ్డి, మండల ప్ర ధాన కార్యదర్శి నాగిరెడ్డి, బిజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి వివాకర్‌రెడ్డి, శక్తి కేంద్రం ఇంచర్గే నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని డాక్టర్ అబ్దుల్ జబ్బార్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పిహెచ్‌సి డాక్టర్ ఉషారాణి మార్గదర్శకత్వంలో డాక్టర్ అబ్దుల్ జబ్బార్ వైద్య సిబ్బందితో కలిసి యోగాసనాలు వేసి, యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. జెడ్పిహెచ్ఎస్, రెయిన్ బో పాఠశాల, ఎస్‌కేఎస్ జీనియస్ స్కూల్, ఐ ప్లే అండ్ విజర్డ్ స్కూల్ తదితర పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో యోగాసనాలు చేశారు. రెయిన్ బో పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూర్ మండలంలోని చాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులకు యోగ మరియు ధ్యానాలను ప్రముఖ యోగా గురువు సురేష్ తో విద్యార్థులకు పరిచయం చేయడం జరిగిందని, ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే నో బ్యాగ్ డే లో భాగంగా విద్యార్థులచే బాల సభ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థుల ప్రదర్శన పట్ల హర్షం వ్యక్తం చేశారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్,యోగా ముఖ్య శిక్షకులుగా జిల్లా బౌద్ధిక్ ప్రముక్ బూడిద మచ్చ గిరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు,ఆకుల రమేష్,మాజీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్,భానోత్ శత్రు నాయక్, జిల్లా నాయకులు డొంకనీ రాజు గౌడ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** శారీరక, సామాజిక, మానసిక ఆరోగ్యంకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నర్సింహరావు అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడారులు, నవీన్, ఖాజా, సైదులు, రమేష్, తులసి నాయక్ పాల్గొన్నారు.



**భవాని నగర్‌లో....**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని కోదాడ యోగా గురువు వేనేపల్లి ప్రసాద్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని భవానినగర్‌లో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాదరావు, మంగతాయారు, డేగ అరుణ, భవ్య, అనిత, వేణుగోపాలరావు, పబ్బాగీత, దీవ్య, కవిత, శ్రీలక్ష్మి , నాగమణి, సుష్మా పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఐ నర్సింహ, ఎస్ఐ నారాయణరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ నర్సింహా, అధ్యక్షులు ఎన్‌వి టిలు మాట్లాడుతూ యోగాతో జీవన వికాసం, ఆలోచన తీరులో మార్పు వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీనయ్య, శ్రీనివాస్‌గౌడ్, చైతన్య, గోపి, సురేష్, లక్ష్మన్, రామారావు, యాదయ్య, కృష్ణయ్య, నాగయ్య, వెంకటేష్, అమరేందర్, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నందికొండ:** అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన బుద్ధ వనంలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్, తెలంగాణ 31 వ బెటాలియన్. సీఓ కల్నల్ టీ ఎం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ వనం ఇంచార్జ్ రవిచంద్ర, ఎన్ సిసి, సిటిఓ వెంకటేష్ లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:**ప్రతి నిత్యం యోగ సాధన ద్వారా ఆరోగ్యకరమైన జీవితం అలవడుతుందని భారత ఆహార సం స్థ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు. శనివారంఅంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని భారత ఆహార సంస్థ జిల్లా కార్యాలయం లో నిర్వహించిన యోగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు ప్రసాద్, పవన్ , సుమిత్, రాము, సతీష్ రెడ్డి, విశ్రాంత ఉద్యోగి గాంధీ పాల్గొన్నారు.





## ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ నిర్వహణ కమిటీ ఘనంగా నిర్వహించింది.కళ్యాణ మహోత్సవాన్ని తిల కించేందుకు మండల కేంద్రంలోని ప్రజలు అధికంగా తరలివచ్చారు.అనంతరం దాతల సహకారంతో అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ తెర సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు,నల్లగొండ సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోర్ల సైదమ్మ శ్రీనివాస్ యాదవ్,న్యాయవాది తెర నర్సిరెడ్డి, ఘణపురం శంకర్,బొల్లి గొర్ల కొండల యాదవ్,వంగల శ్రీనివాస్ రెడ్డి,అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి,గట్టు శ్రీనివాస్, బొల్లిగొర్ల పృథ్వీరాజ్,ఉప్పల కోటే శ్వర్,వీరమల్ల శ్రీను,జెల్ల పురుషోత్తం,రామవత్ రాము తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలో వికసిత్ భారత్ సంకల్ప సభ



**ప్రజాపక్షం/దేవరకొండ;** 11 సంవత్సరాల నరేంద్ర మోదీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాలపై అమృత్ కాల వికసిత్ భారత్ సంకల్ప సభను దేవరకొండ మునిసిపా లిటీలో బిజెపి మునిసిపల్ అధ్యక్షులు వస్కుల సుధా కర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్, కర్నాటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ 11 సంవత్సరాల నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి కార్య కర్త ఇంటింటికి తెలియజేయాలన్నారు. ఈకార్యక్ర మంలో సినియర్ నాయకులు శేఖర్, వెంకటేష్‌యా దవ్, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, ప్రధాన కార్యద ర్శులు సహదేవ్, బిక్కు, నాగేంద్ర, వెంకటేష్, పద్మ, ఉపాధ్యక్షులు శంకరయ్య, వజ్రకుమార్, ఫని, చండీ శ్వర్, శంకర్, పోలగోని గణేష్‌గౌడ్, సైదులు, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని బద్దుతాండ గ్రామ పంచాయతీలోని తుల్జతండాలో మృతిచెందిన గుగులోత్ చక్లీ కుటుంబానికి శనివారం మాజీ సర్పంచ్ గుగులోతు సురేష్ నాయక్ రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



# బ్యాంకును తరలించకండి మహా ప్రభో

### అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా, వినతిపత్రం అందజేత



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ హిల్ కాలనీలో గత 45 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కెనరా బ్యాంక్ విజయపురి నార్త్ శాఖ ను హాలియా కు తరలించ డానికి అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయని అందుకు నిరసనగా శుక్రవారం అఖిలపక్షం ఆధ్వ ర్యంలో హిల్ కాలనీలోని కెనరా బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించారు, అనంతరం కెనరా బ్యాంక్ మేనేజర్ కు బ్యాంకును వేరే ప్రాంతానికి తరలించొద్దంటూ వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 45 సంవత్సరాలుగా కెనరా బ్యాంక్ నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో శాఖను నిర్వహిస్తుందని ఈ శాఖలో ఎంతోమంది రైతులు ,ఉద్యోగులు, పెన్షన్ దారులు, సాగర్ పరిసర ప్రాం తాల గ్రామ ప్రజలు, వ్యాపారస్తులకు సంబంధించి వేల ఖాతాలు ఉన్నాయని ఎంతోమంది ఖాతాదారులు బంగారు ఆభరణాల లోన్లు, లాకర్ లు, ఫిక్స్ డ్ డిపా జిట్లు, కలిగి ఉన్నారని ఇంత పెద్ద మొత్తములో వ్యాపారం సాగిస్తున్న కెనరా బ్యాంకు బ్రాంచ్ ని వేరే ప్రాంతానికి తరలించడం సబబు కాదని, హాలియాలో కొత్త శాఖను ప్రారంభించుకోవాలి కానీ ఇక్కడి శాఖ ను అక్కడికి తరలించి, వృద్ధులను, పెన్షన్ దారులను, ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేయవద్దని అఖి లపక్షం నాయకులు కోరారు. వరంగల్ లోని కెనరా బ్యాంక్ రీజనల్ కార్యాలయం లో కూడా వినతిపత్రం అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ రమేష్ జి, ఎస్ సి నాయకులు ఆదాసు విక్రం, భూష రాజుల కృష్ణయ్య, లక్ష్మణ్ నాయక్, చం ద్రమౌళి నాయక్ ,వీరయ్య, గాజుల రాము, పి సత్యనారా యణ, బ్యాంకు ఖాతాదారులు అచ్చు నాయక్ ,రవి నాయక్ ,సభావత్ లక్ష్మి, సభావత్ పార్వతి , నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి ఆదివాసీ బంజారాలే మూలవాసులు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** 15వేల సంవత్సరాల క్రితమే భారతదేశానికి ఆదివాసి బంజారాలే మూల వాసులుగా పరిగణించబడ్డారని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోట్యానాయక్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ధారావత్ వీరన్ననాయక్ లు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 24,25,26 తేదీలలో జిల్లా కేంద్రంలోని రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి వసతి గృహంక్ష (రెడ్డి హాస్టల్)లో నిర్వహించే ఆదివాసి బంజారాల శిక్షణ శిబిరంను విజయవంతం చేయా లని వారు కోరారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదివా సులకు రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు, అందించిన ఫలాలు అందాలంటే ఆదివాసిల ఐక్యంగా ఉండాలన్నారు. శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నట రాజ్, ట్రైకార్ కార్పోరేషన్ తేజావత్ బెల్లయనాయక్, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతి నిధులు, గిరిజన నేతలు హాజరుకానున్నట్లు తెలి పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నలుమూలల నుండి ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లూనావత్ పాండునాయక్, మాజీ జడ్పీటిసి జాటోతు రాజేష్‌నా యక్, మాజీ ఎంపిటిసిలు నాగునాయక్, నాగమణి, చత్రునాయక్, నాయకులు కమల, చంద్రునాయక్, నాగూనాయక్, లచ్చ వెంకన్న, సోమ్లానాయక్, మహేందర్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లే సావిత్రిబాయి పూలే వారసులు

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** గుడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని, ఉపాధ్యాయునిలకు , సావిత్రిబాయి పూలే అవార్డు ప్రధానం చేయడం జరిగింది. జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, పల బలపం అనే కార్యక్రమంతో, ప్రతి గ్రామంలోని అంగ న్వాడి కేంద్రాలను సందర్శించి, అక్కడ ఉన్నటువంటి బెన్ఫిషర్స్ కి, పౌష్టికాహారం , చిన్నారులకు పల బల్పం చేతబట్టించి అక్షరాభ్యాసం చేయించిన విషయం విధితమే, దానిలో భాగంగా భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన, సావిత్రిబాయి పూలే, మహిళ విద్యకు చేసిన కృషిని కొనియాడారు. దేశానికి పట్టుకొమ్మలైన పల్లెలో, అంగన్వాడి టీచర్లు చేసే సేవలు, ఎనలేనివి. గర్భస్థ శిశువు నుంచి, అక్షర భ్యాసం వరకు కొనసాగే, మనిషి జీవనశైలిలో, అంగ న్వాడీలదే కీలక పాత్ర. వారి సేవలను గుర్తించి ఫౌండే



షన్ చైర్మన్ గోలి గిరి, వారిని సావిత్రిబాయి పూలే వారసులుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో, పిడి కృష్ణవేణి మేడం తో పాటు, సిడిపిఓ కాతేజ, ఏసిడిపిఓ సరళ, సూపర్వైజర్ తారకమ్మ, ఎంపీడీవో పద్మ, ఏఎ న్ఎం శ్రీలత,ఎంఈఓ సముద్రాల శ్రీనయ్య, సెక్రటరీ వడ్త్యా నవీన్ , దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసి డెంట్ ఎన్విటి, భూతం సైదులు, ముండ్ల యాద య్యలు ఉన్నారు.

## పింఛన్లు అందచేయాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలో తూటి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు అందచేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆమె ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. వాసాలమర్రిలో రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చినటువంటి పట్టా సర్టిఫికెట్లు స్థలాలు లేనటు వంటి వారికి ఇంటి స్థలాలను కేటాయించి, స్థలాలు ఉన్నవారికి వెంటనే పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, ఆవుల కలమ్మ, తలారి మాతయ్య తదిత రులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

**ప్రజాపక్షం/ హాలియా:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి ఆదే శాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వ ర్యంలో భూమి పూజ నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన ఇంది రమ్మ ఇళ్ళ పథకంలో భాగంగా శనివారం అనుముల మండలం లోని పేరూరు, మారేపల్లి, పులిమామిడి గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లల్లో భూమి పూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ అర్హులైన వారికి మంజూరైన ఇందిరమ్మ గృహాలను నిర్మించుకొని వారి కల సహ కారం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కాకునూరి నారాయణ గౌడ్, దేవస్థానం కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందూరు రాజేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు అవగాహన



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మోడల్ స్కూల్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వరూపారాణి, ఎంపిడిఓ మునయ్య, ఎంఈఓ శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ రాము ,సబిత,విప్లవ, అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎం ఆశ హాజరై కిశోర బాలికలు తీసుకోవలసిన వ్యక్తిగత పరిశుభ్రత పై బాలికలకు అవగాహన కల్పించి బాలల యొక్క చట్టాలపై సమస్యలపై బాల్యవివాహాలపై మరియు పోక్సో చట్టం పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్ బాలల హక్కులపై అవగాహన కల్పించడం జరిగింది.

## తారు రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ మండలంలోని భీమనపల్లి గ్రామం నుండి తానేదార్ పల్లి గ్రామం వరకు ఉన్న తారు రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలని టిడిపి మర్రిగూడ మండల అధ్యక్షులు దోమల వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం రోజు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ గ్రామాల మధ్య ఉన్న తారు రోడ్డు కంకర తెలి ప్రయాణానికి ప్రమాదం గా మారిందని, వాహనాల రాకపోకలకు, ఇబ్బందిగా ఉందని అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,అధికారులు స్పందించి ప్రభుత్వానికి బిటి రోడ్డుగా మార్చడానికి ప్రతి పాదనలు పంపాలని ఆయన అన్నారు.

## ఓటర్ లిస్టు సవరణపై ఆర్‌డిఒ సమీక్ష

**ప్రజాపక్షం/చండూరు:** మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలోని మునుగోడు , చండూరు , నాంపల్లి ,మర్రిగూడ తహసీల్దార్ లతో క్లెయిమ్స్ ఫామ్స్ 6,7,8 ఓటర్ లిస్టు సవరణపై శనివారం చండూరు ఆర్డీఓ రమణారెడ్డి చండూరులోని ఆర్డీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తహసీల్దార్లు , ఎఎల్ఎంటీలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌పి భూమి సర్వే

**ప్రజాపక్షం/ హాలియా:** అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో ఉన్న 105 ఎకరాల ఎన్ఎస్పి భూములను సర్వే చేయించినట్లు తహసీల్దార్ రఘు తెలిపారు. శుక్రవారం ఇబ్రహీంపేట గ్రామంలో ఉన్న ఎన్ఎస్పీ భూములను సర్వే చేశామని మొత్తం 105 ఎకరాల ప్రభుత్వ భూమి వివిధ సర్వే నెంబర్లు16, 17, 68, 72 , 482, 484, 485, 486, 490, 491లలో ఉన్న భూములను సర్వే చేపట్టారు. డివిజనల్ సర్వేయర్ విజయ్ కుమార్ తో పాటు ఎన్ ఎస్ పి డిఈ గోపీనాథ్, మరో పదిమంది సర్వేయర్లు కలిసి ఈ సర్వేను నిర్వహించారు.

## సదరం క్యాంపులను సద్వినియోగపరుచుకోండి

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:** గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగులకు సర్టిఫికెట్స్ కొత్తవి , రెన్యువల్ కొరకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అ3ధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదరం క్యాంప్స్ ఈ నెల 23 నుంచి జులై 15 వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల వికలాంగులు సర్టిఫికెట్స్ కొత్తవి పొందడానికి ముందే మీ సేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అన్నారు. బుకింగ్ చేసుకున్నవారు నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వ హస్పిటల్ నందు వారికి సంబంధించిన రిపోర్ట్సు కొత్తగా తీసిన ఎక్స్‌రే, యుడిఐడి తీసుకుని హాజరు కావాలని లేనియెడల తిరస్కరించబడునని సూచించారు. హజరైన వారికి అదే రోజు సదరం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంప్‌లు జూన్ 23,30 . జులై 02,05,07,09,14 తేదీలలో శారీరక వికలత్వం గల వారికి జులై 01,08,15తేదీలలో కంటి, శారీరక వికలత్వం గల వారికి జులై 03,10 తేదీలలో శారీరక మానసిక వికలత్వం వారికి జులై 04,11 తేదీలలో చెవిటి, మూగవికలతవ, శారీరక వికలత్వం గల వారికి సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నర్సింగరావు ఈ ప్రకటన ద్వారా తెలిపారు.

## కంప్యూటర్లు పంపిణీ

**ప్రజాపక్షం/మద్దూరు:** మద్దూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 1.20 విద్యార్థుల పరంగా మానిటర్, సిపియు, బ్యాటరీలు ఎంఈఓ, బాలకృష్ణ, పంపిణీ చేశారు.

## జయశంకర్ సేవలు మరువం

**ప్రజాపక్షం/జడ్చర్ల:** ఆచార్య జయశంకర్ 14వ వర్ధంతి పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయ బృందం బీసీ జాగృతి సేన నియోజకవర్గం అధ్యక్షులు బొల్లమోని నిరంజన్, మండల అధ్యక్షులు గొడుగు నర్సింహులు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్‌కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## అనంతస్వర్ణగిరిలో శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి ద్వితీయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మండలం పరిధిలోని మాండ్ర గ్రామ శివారులో గల అనంత స్వర్ణగిరి శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి కళ్యాణ ద్వితీయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా 3 రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి భాగ్యమ్మ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చండీ ఉపాసకులు కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు బ్రహ్మశ్రీ రేవల్లి రాజు శర్మ, శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి భాగ్యమ్మ ల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వేద పండితుల మధ్య సన్నాయి , హనుమాన్ భజన భక్త బృందం చే సంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మూడు రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఆదివారం రోజు ఉదయం నుండి మహా సుదర్శన హోమం , పుర్ణాహుతి బలిహరణ, మంగళ శాసనములుతో పాటు విష్ణు సహస్రనామాలు, స్రోత పారాయణం , ఉత్సవ ప్రధాన హోమం, పుర్ణాహుతి విన్నపాలు,



మంగళ శాసనములు వంటి కార్యక్రమాలు జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమమునకు అధిక భక్తులు విచ్చేసి జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు. ఈకార్యక్రమములో దేవాలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, గ్రామపు రోహితులు నరసింహాచార్యులు, యాట వెంకన్న,వర్రే నరసింహా, సామాజిక కార్యకర్త వేముల సైదులు, కొనతం కృష్ణారెడ్డి, యానాల నర్సిరెడ్డి, దంతూరి లింగయ్య, సత్తయ్య, నల్ల ప్రకాశ్‌రెడ్డి, నర్సిరెడ్డి,తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం






**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** నిత్యజీవితంలో ఒత్తిడులను అధిగమించి యోగా వలన సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం పిల్లల మర్రిలో ఆయుష్ శాఖ యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కె.కృష్ణ, డిఎఫ్ఓ సత్యనారాయణ, మహిళా శిశు సంక్షేమ అధికారి డిడబ్ల్యుఓ జరీనా, డిపిఓ పార్థ సారథి, డిఆర్‌డిఓ నర్సింహులు, ఎల్‌డిఎం భాస్కర్, పరిశ్రమల శాఖ జి.ఎం. ప్రతాప్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌లో ఎనిమిదవ బెటాలియన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర ప్రతినిధి:** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల ప్రాంగణంలో 8వ బెటాలియన్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జిల్లాలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఎంవిఎస్ జిడిసి, పాలిటెక్నిక్ కళాశాల, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలు, జెపి ఎన్‌సిల ఎన్సిసి క్యాడేట్ల తో పాటు వైస్ ప్రిన్సిపాల్ పద్మ అనురాధ, సిహెచ్ రవళి, డా.లక్ష్మీ నరసింహరావు, డా.హరిబాబు, శ్రీనివాసులు, శ్రీవాణి, ఇమ్మానియేల్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కవాతు మైదానము నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆధ్వర్యంలో డా.నారాయణ, ప్రొఫెసర్ చే జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి యోగ మెడిటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిసిఆర్‌బి డిఎస్పి రమణారెడ్డి, డిటిసి , డిఎస్పి గిరిబాబు, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దిన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** యోగా ఆసనాలు చేయడం వలన నిత్యం ఆరోగ్యంగా సంతోషంగా జీవించవచ్చని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉండవెల్లి మానవపాడు మండల కేంద్రంలోని ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగ దినోత్సవం

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ధర్మవరం గ్రామం ప్రైమరి స్కూల్లో యోగా దినోత్సవం లో బిజెపి మండల అధ్యక్షులు ఎల్.జగదీష్ రెడ్డి మండల టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విజయ్, మండల ఉపాధ్యక్షులు శివరాం రెడ్డి, పరుశురాం, మండల నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు.






## రెండు నెలల క్రితం కొడుకు.. ఇప్పుడు తండ్రి మృతి!



**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఔటర్ రింగ్ రోడ్‌లో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ యాచారం శ్రీరాములు అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మృతుడు యాచారం శ్రీరాములు,(55), ఇదే గ్రామానికి చెందిన బోయపల్లి శంకర్ దగ్గర డీసీఎం డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం బొగ్గు లోడుతో వెళ్లి సంగారెడ్డిలో అన్ లోడ్ చేసి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలోనే కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగు రోడ్డుపై వెనుక నుండి లారీ వచ్చి డీసీఎం ను ఢీ కొట్టింది. దీంతో డీసీఎం బ్యానెట్ నట్టు తిరిగి ముందు భాగం అద్దాలు పగిలి బ్రిడ్జి పైనుంచి కింద పడటంతో శ్రీరాములు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు శ్రీరాములు రెండవ కుమారుడు రెండు నెలల క్రితం నాంపల్లి మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రెండు నెలల క్రితం కుమారుడు రాత్రి కుటుంబ పెద్ద చనిపోవడం తో ఆ కుటుంబంలో రోదనలు ఆకాశాన్ని అంటిస్తున్నాయి మృతుడు శ్రీరాములకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## యోగాతో ఆరోగ్య జీవితం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** యోగాతోనే సంపూర్ణ మానసిక, శారీరక ఆరోగ్యకరమైన జీవితం సాధ్యపడుతుందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆఫీస్ ఆధ్వర్యంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శనివారం యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ అనే ఇతివృత్తంతో యోగ డే ను ఘనంగా నిర్వహించారు.

## ఉచిత బ్యాగులు పంపిణీ



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మండలం పరిధిలోని మాధవ యడవల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, బూట్లలను ఆ గ్రామానికి చెందిన పాశం గోపాల్‌రెడ్డి అందజేశారు. ఈసందర్బంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాల చేత పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుడదని ఉద్దేశ్యంతో పిల్లలకు ప్రభుత్వం నుండి అందిన పుస్తకాలు, దుస్తులు మినహా వివిధ వస్తువులను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సింహ్మా, మాజి గ్రామ సర్పంచ్ సామ నరెందర్‌రెడ్డి, గ్రామస్తులు సోమ యుగంధర్‌రెడ్డి, కోప్పు నాగరాజు, కందగట్ల ప్రభాకర్ రెడ్డి, ఎడమ సత్తయ్య, మల్లేష్, అలుగుబెల్లి రాజశేఖర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టీచర్లు పాల్గోన్నారు.

## గురుకుల బాలికలకు రక్తహీనత, పరిశుభ్రతపై అవగాహన

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు మండలంలోని చిన్న నారాయణ పురం గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకు ఐసిడియస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ సదస్సులో కిశోర బాలికలకు రక్తహీనత, వ్యక్తి గత పరిశుభ్రత, న్యూట్రిషన్ ఆహారం తీసుకోవడం సాధికారత, బాల్య వివాహాలు, మేనరిక వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే అనార్థాలు, మిషన్ వాత్సల్య చైల్డ్ హెల్ప్‌లైన్ 1098,100 టోల్ ఫ్రీ నెంబర్‌ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శమంతకమణి, డా లావ ణ్య, హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ సరిత, అంజమ్మ, ఐసిపియస్ విద్య, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.